



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 01 మార్చి 2026


# పాత బిల్లుల పంచాయితీ ముదురుతోంది

## తీర్మానాలు లేకుండా పనులు... 15వ ఫైనాన్స్ నిధులపై వివాదం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీల్లో పాత బిల్లుల చెల్లింపుల అంశం రోజురోజుకు వేడెక్కుతోంది. కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టిన తరువాత, గతంలో చేసిన పనులపై సరైన తీర్మానాలు లేకుండానే బిల్లులు ఎలా చెల్లించాలనే ప్రశ్న తలెత్తుతోంది. ముఖ్యంగా 15వ ఫైనాన్స్ నిధులు గ్రామపంచాయతీలకు జమ అయినప్పటి నుంచి ఈ వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది.

మా పైసలు మేమే తీసుకుంటాం" అంటున్న కార్యదర్శులు

కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, "ప్రత్యేక పాలనలో పనులు చేశాం, మా బిల్లులు మేమే తీసుకుంటాం"

అని చెబుతున్నారని

మిగతా 2 లో..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఉదయం 10 గంటల 15 నిమిషాలు అయినను మెడికల్ ఆఫీసర్ సమీన సుల్తానా, ల్యాబ్ టెక్నిషియన్స్ రవీందర్ పిహెచ్సికి రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీల్డ్ విసిట్ వెళ్ళిన వారు తప్పనిసరిగా ఏ గ్రామానికి వెళు న్నారో ఆసుపత్రిలో సమాచారం అందించాలని తెలిపారు. గైర్హాజరు ఆయన వారిపై యాక్షన్ తీసుకోవాలని డిఎంఅండ్ హెచ్ ఓ

మిగతా 2 లో..

# బాధితులకు న్యాయం చేయాలి.....

## హైకోర్టు న్యాయమూర్తి.....పుల్లా కార్తీక్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్

2,7 లో..

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2026



3 లో..

# "మెకానికల్ బాజా సే ఇండియా

## స్టాటిక్, డైనమిక్ ఈవెంట్స్ సబ్జెక్టు ప్యానల్ డిస్కషన్స్" పోటీ పరీక్షలు

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోమెకానికల్ బాజా సే ఇండియా మూడోవ రోజు వివిధ విభాగాల్లో పోటీ పరీక్షలు ఉత్కంఠభరితంగా కొనసాగాయని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అన్నారు మూడోవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను ఈ రోజు టెక్నికల్ ఇన్స్పెక్షన్ మరియు బ్రేక్ టెస్ట్ ప్రక్రియలతో వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నదాన్ని కఠినంగా పరిశీలించారు డైనమిక్ ఈవెంట్స్లో యాక్సిలరేషన్,



స్లెడ్ పుల్, మాన్యువరబిలిటీ మరియు స్పెషాలిటీ ఈవెంట్స్ ప్రధానంగా సాగాయి.. శనివారంసాయంత్రం సమయానికి 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్ను విజయవంతంగా పూర్తి చేయగా, 35 వాహనాలు బ్రేక్ టెస్ట్లో ఉత్తీర్ణులై డైనమిక్ రౌండ్స్కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో భద్రతా పరీక్షలు పోటీ నాణ్యతను మరియు విశ్వసనీయతను నిర్ధారించే కీలక పరీక్షలన్నీ నిర్వహించటం జరిగింది. ఆదివారం జరిగేరేసింగ్ కోసం బగ్గీలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు బాజా సే ఇండియా సహ-కన్వీనర్ శ్రీమతి లలితా మాట్లాడుతూ, ఈ టెక్నికల్ డైనమిక్ ఈవెంట్స్ ద్వారా బగ్గీల ఫిట్నెస్ సమర్థం విద్యార్థుల సాంకేతియా నూతన ఆవిష్కణలకు ఆలోచనలకు ప్రతిభకు నిదర్శనంగా పోటీలు నిర్వహించాబడుతున్నాయని చెప్పారు. ఆదివారం చివరి ఎండ్యూరెన్స్ రేస్ ఎ జ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు అనంతరం విజేతలు బహుమతి అందజేయడం జరుగుతుందని క్లా"స్రూమ్ వెలుపల విద్య అనుభవాధారిత అభ్యాస విధానం" అనే అంశంపై

మిగతా 2 లో..

# రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం

4 లో..



న్యాయమూర్తిని మర్యాద

పూర్వకంగా కలిసిన....

## జిల్లా కలెక్టర్.....

## హైమావతి

8 లో..

# పాత బిల్లుల పంచాయితీ ముదురుతోంది

(మొదటి పేజీ తరువాయి..)

సమాచారం. పనులు ఎక్కడ జరిగాయి? ఎంతవరకు జరిగాయి? అన్న వివరాలు స్పష్టంగా లేవని కొత్త పాలకవర్గాలు ఆరోపిస్తున్నాయి.

**అవసరం లేకున్నా బోర్ల బిల్లులు ఎలా?**

ఎన్నికల సమయంలో ఇచ్చిన వ్యక్తిగత హామీల పేరుతో, సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండానే కొన్ని గ్రామాల్లో బోర్లు వేయడం జరిగింది. నీటి ఎద్దడి లేకపోయినా చేసిన ఈ పనులకు బిల్లులు ఎలా తీసుకుంటారనే సందేహం వ్యక్తమవుతోంది.

**ముందే పనులు తర్వాత తీర్మానాలు?**

కొన్ని గ్రామపంచాయతీల్లో పనులు పూర్తి చేసిన తర్వాతే తీర్మానాలు చేసుకుంటామని చెప్పడం చర్చనీయాంశమైంది. "రూపాయి ఖర్చు చేసి పది రూపాయలు ఇవ్వమంటే ఎలా?" అని లోలోపల ఆవేదన వ్యక్తం చేస్తున్న కొత్త పాలకవర్గాలు, పూర్తిస్థాయి పరిశీలన అనంతరం మాత్రమే బిల్లులు చెల్లిస్తామని సన్నిహితుల వద్ద చెబుతున్నాయి.

**సమన్వయం లోపం ప్రజలే ఇబ్బందులు**

సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ అధికారులు మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలుస్తోంది. ఎవరికి వారే తమ అభిప్రాయాలు వెల్లడిస్తే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి

**సమగ్ర విచారణకు డిమాండ్**

ప్రభుత్వ నిధుల వినియోగంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. నిజాయితీగా పనులు చేసిన వారికి న్యాయం చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# "మెకానికల్ బాజా సే ఇండియా

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించిన ప్యానెల్ చర్చలో నామ్టెక్ డైరెక్టర్ డా. కె. సి. వోరా మోడరేటర్గా వ్యవహరించారు. ఈ చర్చలో ఐఐటీ హైదరాబాద్ అకాడెమిక్ డీన్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ పాండే, ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ వి. ఆర్. గణేశన్, ఖాట్మండు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గోకర్ణ పౌడెల్, ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రతినిధి గరిమా ఝూంబ్, మ్యాథ్వర్క్స్ మేనేజర్ డా. వీర్ అలక్షేంద్ర, గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పర్శురామ్ పాక, సే ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ నాయర్ టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్ పద్మేష్ సేవ్దా పాల్గొన్నారు. అకాడమియా పరిశ్రమ మధ్య గ్యాప్ను తగ్గిస్తూ, విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించే అనుభవాధారిత వేదికల ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు యంబాజా సే ఇండియా పోటీలు సజావుగా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంమేనేజర్, శ్రీ బి బాపిరాజు గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ టిఎల్ఎన్ సురేష్ పాల్గొన్నారు






# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

ను ఫోన్ ద్వారా ఆదేశించారు. సకాలంలో ఆసుపత్రికి విచ్చేసి మీ యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలని రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని నిర్లక్ష్య వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జ్వరంతో ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని రోగికి సూచించారు.

# 100 హెల్మెట్లు అందజేసిన పల్వట్ల సర్పంచ్ ,రాణి మహిపాల్ రెడ్డి.

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.




వట్టిపల్లి మండలంలోని పల్వట్ల గ్రామ సర్పంచ్ రాణి మహిపాల్ రెడ్డి 100 హెల్మెట్లు తన గ్రామంలో గల ద్విచక్ర వాహనదారులకు ఎస్ఐ లవ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేసినారు. భద్రత మాస ఉత్సవాల సందర్భంగా, రాణి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ! తన గ్రామస్తులందరూ హెల్మెట్ ఉపయోగించి ప్రాణాలు కాపాడుకోవాలి అన్నారు .కారు నడిపేవారు సీటు బెల్టు ఉపయోగించాలి అన్నారు .ఎస్సై లవ కుమార్ మాట్లాడుతూ! రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు బైకులు ఇవ్వరాదు అన్నారు. లైసెన్స్, ఆర్ సి ,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి అన్నారు. ప్రజల భద్రతే మా లక్ష్యం అన్నారు . రాణిమహిపాల్ రెడ్డి ఆలోచన చాలా బాగుందని ఎస్ఐ లవకుమార్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లవ కుమార్ ఏఎస్ఐ, ప్రజలు పాల్గొన్నారు.

# రైల్వే కూలి లతో జగ్గారెడ్డి

## రైల్వే కూలీలతో సరదాగా ముచ్చటించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

ఢిల్లీ నుండి రైలులో వచ్చిన జగ్గారెడ్డి శనివారం రైలు దిగిన వెంటనే రైల్వే కూలీలతో సరదాగా ముచ్చటించారు. సికింద్రబాద్ స్టేషన్ లో దిగిన సందర్భం లో జగ్గారెడ్డి ని చూసిన రైల్వే కూలీలు అభిమానం తో జగ్గారెడ్డి తో గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా రైల్వే కూలీలతో జగ్గారెడ్డి సరదాగా ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# బాధితులకు న్యాయం చేయాలి.....

## హైకోర్టు న్యాయమూర్తి.....పుల్లా కార్తీక్





# సర్పంచుల ఫోరం ఎన్నికలు ఐక్యతా? విభేదాలా?

కొండాపూర్ మేజర్ న్యూస్

మండల పరిధిలో సర్పంచుల ఫోరం ఎన్నికలపై ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. సాధారణంగా సర్పంచులు కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని ఫోరం అధ్యక్షుడు, కమిటీ సభ్యులను ఎన్నుకునే ఆనవాయితీ ఉంది. ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే "ఎవరికి వారే యమునా తీరే" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే భావన వ్యక్తమవుతోంది. గతంలో పార్టీల వారీగా ఫోరం అధ్యక్షులుగతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు వేర్వేరుగా సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఉన్న సందర్భాలు చోటుచేసుకున్నాయి. ఆ అనుభవాల దృష్ట్యా ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అధికారంలో కాంగ్రెస్ ఎక్కువ మంది బీఆర్ఎస్ సర్పంచుల

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మండలంలో ఎక్కువ మంది సర్పంచులు బీఆర్ఎస్కు చెందినవారే ఉన్నారు. మరికొందరు ఎటువంటి పార్టీ అనుబంధం లేకుండా స్వతంత్రంగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఫోరం ఎన్నికలు పార్టీల ప్రభావానికి లోనవుతాయా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

పార్టీలకు అతీతంగా యూనిటీ సాధ్యమా?సర్పంచుల ఫోరం ఏ రాజకీయ పార్టీకి అతీతంగా, అందరూ ఒక యూనిట్‌గా ఏర్పడి తమ హక్కులు, బాధ్యతల కోసం కలిసి పనిచేస్తారా? లేకపోతే పార్టీల వారీగా విభజించుకుని ముందుకు సాగుతారా? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

కాలమే సమాధానం

సర్పంచులు ఐక్యంగా ముందుకు సాగుతారా? లేక యథాతథంగా విభేదాలే కొనసాగుతాయా? అన్నది కాలమే నిర్ణయించాల్సి ఉంది. అప్పటివరకు మండల రాజకీయాల్లో ఈ అంశం చర్చనీయాంశంగానే ఉండనుంది

# చెరువులో మురుగు ప్రవాహం ఆపాలంటూ అసోసియేషన్ ఆందోళన...

## చెరువు నీరు మురికిగా మారింది.. తక్షణ చర్యలకై అధికారులకు ఫిర్యాదు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ చెరువులోకి మురుగునీరు చేరడంతో నీటి నాణ్యత తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.సరస్సులో పెరుగుతున్న కాలుష్యంపై జీవ వైవిధ్యానికి బయోడైవర్సిటీ గా పేరున్న అమీన్పూర్ పెద్ద చెరువు కాస్త కాలుష్యం మయంగా మారుతుందని పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ... అమీన్పూర్ పెద్ద చెరువు అంటే సుందరీ కరణం చూడముచ్చటగా ఉండేది. ఇప్పుడు కాస్త పరిశ్రమల నుండి వచ్చే వరద జలాలు మరియు చుట్టుపక్కల కాలనీల మురుగు నీరు చేరి కంపు కొడుతుందని ఆయన తెలిపారు. చేపలు పక్షులు మరియు ఇతర జల చరాల జీవనానికి ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు.వెంటనే మురుగు ప్రవాహాలను గుర్తించి నిలిపివేయాలని అధికారులను కోరారు. చెరువు పరిసరాలు అక్రమ మురుగు కనెక్షన్ల పై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని అన్నారు. కాలుష్య నివారణకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. సమస్య పరిష్కారం కానట్లయితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విష్ణు, సంపత్, నాగిరెడ్డి, మహేష్, రాజు ,శిరీష, నరేష్ ,కోటిరెడ్డి, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2026

## అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం



**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు (ప్రమాణ-2026) శనివారం నిర్వహించిన ఈడ ఎం-డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ రెండు రోజుల వేడుకకు విద్యా ర్థులు, ఇతరుల నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది. గీతం హైదరాబాదు ప్రాంగణాన్ని సాంకేతిక, సృజనాత్మక, సాంస్కృతిక వ్యక్తీకరణ యొక్క శక్తివంతమైన సంగమంగా మార్చిం ది. ప్రారం భోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ-2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ప్రసిద్ధ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ కూడా విద్యార్థులను తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ప్రేరేపిస్తూ ఉత్సాహ భరిత, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.గ్రాండ్ ఆటో ఎక్స్ పోతో ఆరంభమైన ప్రమాణ-2026, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలకు నెలవుగా మారింది. సాంస్కృతిక సాయంత్రాలలో ది డెక్కన్ ప్రాజెక్ట్, హెడ్ లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత నేపథ్య గాయని గీతా మాధురి తన శ్రావ్యమైన గాత్రవిన్యాసంతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. తరువాత హై-ఎనర్జీ డీజే యువతతో చిందులేయించింది.ఇక ముగింపు వేడుక మరింత శోభాయమానంగా మారి విద్యార్థుల కేరింతలతో మార్మోగిపోయింది. కాశ్యప్ ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్ ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యం, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక యుద్ధాలతో ఉన్నత స్థాయి పోటీలు విద్యార్థులకు వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసాధారణమైన వేదికను అందించింది. హైదరాబాదు చుట్టుపక్కల కళాశాలల నుంచి విద్యార్థులను ప్రమాణ-2026 ఆకర్షించి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ, సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం ఖచ్చితమైన ప్రణాళిక, తిరుగులేని మద్దతు ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి దోహద పడింది .ప్రమాణ-2026తో, గీతం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్రాభివృద్ధిని పెంపొందిం చడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించడమే గాక, సృజనాత్మకత, శ్రేష్ఠతకు కేంద్రంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.





# కిడ్నాప్, హత్యాయత్నంను,రెండు గంటలలో చేదించిన వట్టిపల్లి, పుల్కల్ పోలీసులు.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలం లోని దరఖాస్తు పల్లి గ్రామంలో ఒక అమ్మాయిని కిడ్నాప్ చేసి, పెండ్లి చేసుకోకపోతే హత్యాయత్నం చేయడానికి పూనుకున్నారు .అదే గ్రామానికి చెందిన ఇటికేపల్లి శ్రీకాంత్ తండ్రీ రాదన్న ,జగదీశ్వర్ మరియు లక్ష్మణ్ తండ్రి భషయ్య ,ముగ్గురు వ్యక్తులు 28 బి02బి2026, ఉదయం 10 గంటలకు అమ్మాయి అన్నతో కలిసి పొలం దగ్గర గల దరగ దగ్గరికి వెళ్లి నారు. అదే సమయంలో ముగ్గురు వ్యక్తులు కారులో పొలంలో గల దర్గ దగ్గరికి వెళ్లి ,అమ్మాయిని బలవంతంగా కారులోకి త్రోసినారు. అమ్మాయి అరుపులు విని అన్నదమ్ములు కారు దగ్గరికి వెళ్లే లోపు పరార్ అయినారు. అన్నారాయితో విసురగా! కారు అద్దాలు పగిలిపోయాయి. కారులో అమ్మాయి అరుస్తుంటే నోట్లో గుడ్డలు గుచ్చినారు .జుట్టు పట్టి లాగుకుంటూ ,ఇష్టం వచ్చినట్లు ముఖంపై కొట్టినారు.సీటు కింద వేసి తొక్కినారు. నాన్న హింసలకు గురి చేసినారు. పల్వట్ల మీదుగా బ్రాహ్మణపల్లి చౌరస్తా నుండి సింగూర్ పుల్కల్ నుండి హైదరాబాదు వెళ్లే ప్రయత్నం చేసినారు. వట్పల్లి పోలీసులకు 100 సమాచారం అందిన వెంటనే ఎస్ఐ వన్ లవకుమార్ ,ఎస్ఐ 2 శ్రీశైలం ,ఏఎస్ఐ రసీదు అలీ, రంగంలోకి దిగి ,కారును వెంబడించి, పుల్కల్ వద్ద కారును వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పుల్కల్ ఎస్సై సహకరించినారు. ఏది ఏమైనా ముగ్గురు ఎస్సైలు సిబ్బంది కలిసి ఒక అమ్మాయి ప్రాణాన్ని కాపాడినారు. అమ్మాయి నిశ్చితార్థం జరిగిన నుండి, వరుసకు మేనబావ ఓర్వలేక, తన మరదలు తనకు దక్కకుండా పోతుందని, ఈర్ష, ద్వేషం ,ఓర్వలేని తనంతో ఈ పని చేసినట్లు తెలుస్తుంది .వ్యక్తులను అరెస్టు చేసి ,కేసు నమోదు చేసి , నేరస్తులను రిమాండ్ కు పంపినట్లు ఎస్సై లవ కుమార్తె తెలిపినారు.

# యూనైటెడ్ స్కూల్ లో..

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు మండలం లోని తాటిపల్లి యూనైటెడ్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రతిభచూపిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అద్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం-1 ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పట్టణ పద్మశాలి సేవా సంఘం-1అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు మరియు చైర్మన్ , వైస్ చైర్మన్ లకు సన్మానించడం జరుగుతుందని ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమానికి 7 దైవాల అధ్యక్ష, కార్యదర్శులు మరియు పద్మశాలి బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం కోరడం జరిగింది.

# రాయికోడ్ ఎంపిపిఎస్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎంపీపీఎస్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన 2026 శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి శ్రీ టి. మనయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఎంపిపిఎస్ రాయికోడ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం శ్రీ బి. శ్రీనివాస్, జెడ్పిహెచ్ఎస్ రాయికోడ్ ఉపాధ్యాయులు శ్రీ సయ్యద్ ఖైరత్ అలీ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు సైన్స్ మోడల్స్, ప్రాజెక్టులు, సులభ ప్రయోగాలు, విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి, నీటి సంరక్షణ, ఆరోగ్య అవగాహన, వ్యవసాయంలో సాంకేతికత వంటి అంశాలపై రూపొందించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు శాస్త్రవేత్తల వేషధారణలో పాల్గొని వారి ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించడం విశేషం. ఈ సందర్భంగా శ్రీ టి. మనయ్య మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం అత్యంత అవసరమని, ప్రశ్నించే స్వభావం, పరిశీలనా శక్తి, పరిశోధనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. శ్రీ బి. శ్రీనివాస్ పాఠశాలలో విజ్ఞాన వాతావరణాన్ని అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. శ్రీ సయ్యద్ ఖైరత్ అలీ విద్యార్థులకు సైన్స్‌ను సరళంగా మరియు ఆసక్తికరంగా నేర్చుకునే పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు శ్రీ రాజు, రవి, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు. తమ పిల్లలు విజ్ఞాన రంగంలో ముందంజలో నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం2026 సందర్భంగా ఎంపిపిఎస్ రాయికోడ్‌లో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించాయి.

# పోలీస్ శాఖలో ఎస్ఐ దశరథ్ సేవలు అభినందనీయం ఏసీపీ శ్రీనివాస్

## ఘనంగా ఎస్ ఐ దశరథ్ ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం



**జిన్నారం మేజర్ న్యూస్:**

పోలీస్ శాఖలో వివిధ హోదాలలో సేవలందించిన ఎస్ ఐ దశరథ్ ను ఏసిపి శ్రీనివాస్ అభినందించారు. శనివారం బొల్లారం డివిజన్ పరిధిలోని సూర్యదేవర ఫంక్షన్ హాల్ లో సీఐ ఎం.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ఐ దశరథ్ ఉద్యోగ విరమణ సభలో ఏసిపి శ్రీనివాస్, అడిషనల్ డిసిపి ఉదయ్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పోలీసు శాఖలో పలు హోదాలలో సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్ఐ దశరథ్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు. లా అండ్ ఆర్డర్ పరిరక్షణలోనే కాకుండా నేర నియంత్రణలో ఎస్ ఐ అసమాన ధైర్య సాహసాలను కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని హాయిగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను వారు శాలువాతో ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అఖిలపక్ష నాయకులు, ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి రాయుడు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పట్టణవాసులు పాల్గొన్నారు.



# ఎంఈఓ మానయ్యకు వీడుకోలు పలికిన ఉపాధ్యాయుల బృందం




**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

రాయికోడ్ మండల విద్యాశాఖాధికారి టి. మనయ్య గారికి శనివారం నాడు గౌరవప్రదంగా పదవీ విరమణ పొందారు. ఆయన తన ఉద్యోగ జీవితంలోని చివరి రోజు అయినప్పటికీ కూడా అదే అంకితభావం, కర్తవ్యనిబద్ధతతో పాఠశాలలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ నిర్వహించడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. సేవే లక్ష్యంగా, విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా ఆయన చేసిన సేవలు మండల విద్యా రంగంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. టి. మనయ్య తన సేవాకాలమంతా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా నాణ్యత పెంపు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల హాజరు మరియు ఫలితాల మెరుగుదల కోసం కృషి చేశారు. సమగ్ర శిక్ష కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్య ప్రోత్సాహం, క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రతి పాఠశాలలో విద్యార్థి ఒకరి కూడా చదువు ఆగిపోకూడదనే సంకల్పంతో ప్రత్యేక పర్యవేక్షణలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేస్తూ, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతను పాటిస్తూ మండల విద్యా వ్యవస్థను సుస్థిరంగా తీర్చిదిద్దారు. ఆయన నాయకత్వంలో రాయకోడ్ మండలంలోని పాఠశాలలు విద్యా ఫలితాల్లో మెరుగైన ప్రగతి సాధించాయి. ఈ సందర్భంగా పాంపాడ్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీమతి ఐ. సంగీత, టీచర్లు శ్రీ విజయ్ కుమార్, శ్రీమతి అరుణ , ఎంపీపీఎస్ రాయకోడ్ (బి) శ్రీ శ్రీనివాస్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, ఎంపీపీఎస్ పాంపాడ్ టీచర్లు శ్రీమతి సౌజన్య, రాజమల్లేశం, తదితరులు టి. మనయ్య గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. రాయకోడ్ మండల విద్యా కుటుంబం తరఫున శ్రీ టి. మనయ్య గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసిన ఆర్ఆర్ నగర్ కాలనీవాసులు

## - ఎమ్మెల్యేను సన్మానించిన కాలనీవాసులు



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కాలనీ అధ్యక్షులు వెన్నవరం మల్లారెడ్డిని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా సత్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యేను కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి నగర్ కాలనీ సభ్యులు విట్టల్ రెడ్డి, మల్లారెడ్డి, వీరారెడ్డి, సంజీవరెడ్డి, యాదయ్య, అశోక్ రెడ్డి, వెన్నవరం సంతోష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, రాహుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ ప్రింటర్ అందజేత

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం ఎల్గోయ్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకులు దాత సైమన్ ఆధ్వర్యంలో స్వంత గ్రామనికి తన వంతుగా సహాయంగా విద్యార్థులకు ఉపయోగం పడే కంప్యూటర్ మరియు ప్రింటర్ నీ పిల్లల మనో విజ్ఞానం కోసం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి శనివారం తన చేతుల మీదుగా స్కూల్ సిబ్బందికి అందజేశారు స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్ శాలువా తో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కి సన్మానించరు ఈ కార్యక్రమంలో వారి వెంట దీంగబెర్ రెడ్డి శివాజి రావు పాటిల్ ఆంజనేయులు ఉపసర్పంచ్ బలరాం పటేల్ సైమన్ అశోక్ పాటిల్ మల్లేష్ రాజు యాదవ్ విఠల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్ లక్ష్మ రెడ్డి గోపాల్ రెడ్డి స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం

## రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలి
## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అత్యవసరమని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయవలసిన బాధ్యత మనందరిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నాయకత్వంలో పదేళ్ల యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఈ దేశం లో ని గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా నిలబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది సమాచార హక్కు చట్టాన్ని తెచ్చి దేశ ప్రజలకు ప్రతీ ప్రభుత్వ వ్యవస్థ జవాబుదారీ గా ఉండేలా, ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు ఉంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీరాజకీయంగా ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నష్టపోతుందని తెలిసినా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన చరిత్ర సోనియా గాంధీ, రాహుల్ గాంధీలది నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం తో పాటు ఇక్రిశాట్, బిహెచ్ఈఎల్, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ ( ఏద్దు మైలారం) పఠాన్ చేరు లో బిడిఎల్, ఐడిపిఎల్ లాంటి ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను తెలంగాణ ప్రాంతం లో ఏర్పాటు చేసిన చరిత్ర రాహుల్ గాంధీ ముత్తాత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, నాయనమ్మ ప్రధాని ఇందిరా గాంధీ లది ఈ దేశం లోని యువతి యువకులకు 18 ఏళ్ల కే ఓటు హక్కు కల్పించి వారి ఎదుగుదలకు అవకాశం కల్పించింది ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ లే ఈ దేశం లో ని యువతి యువకుల ఉద్యోగాల కల్పన కోసం ఐటి రంగాన్ని ప్రవేశ పెట్టి ఐటి రంగాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఈనాడు మనం ఉపయోగిస్తున్న సెల్ ఫోన్ ల కు బీజం అనాడు రాహుల్ గాంధీ నాన్న , మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తెచ్చిన టెలికాం విప్లవమే కారణం ఈరోజు ఫలితాలు అనుభవిస్తున్న ఈనాటి యువతి



యువకులు ఈ విషయాన్ని గ్రహించండి అందుకే ఈ దేశం ఉద్యోగ, వ్యవసాయపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలి. ఈ దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలిఅని జగ్గారెడ్డి అన్నారు.

# విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలి

## యువజన నాయకులు వి.వేణు పాల్ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి, కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి





**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని పబ్లిక్ స్కూల్లో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను డివిజన్ యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి, గ్రేటర్ బొల్లారం బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిలు సంయుక్తంగా తిలకించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.విద్యార్థుల్లోని శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను అభినందించారు. ప్రపంచం నేడు శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకెళ్తోంది అన్నారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. సైన్స్ పై మక్కువ చూపుతూ మరింతగా రాణించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రాణించి భారతీయ కీర్తిని దశదిశల వ్యాపించేలా చేసేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభు కుమార్, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిష్టంకుంట కాలువపై అక్రమ నిర్మాణం

## చర్యలకై స్థానికుల డిమాండ్



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని ఐడిఏ కాలనీలో అక్రమ నిర్మాణం కొనసాగుతుండడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఐడిఏ కాలనీ కిష్టంకుంట కాలువ పై నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం జరుగుతుందని వాపోతున్నారు. కాలువపై నిర్మాణం చేపడితే భవిష్యత్తులో కురిసే వర్షాలకు నీరు ఎటు వెళ్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువులు, కుంటలు, కాలువలు రక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు చెబుతున్నారు.

### ఎస్ ఐ దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభలో

# పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ ఎస్ ఐ దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ ఎం.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో అంకిత భావంతో సేవలను అందించారని ఎస్ ఐ దశరథ్ ను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదన్నారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివి అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను నాయకులతో కలిసి చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రేటర్ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, దీననాద్, తాహిర్, మాజీ వవార్డ్ సభ్యుడు భాస్కర్, కార్మిక నాయకులు లకన్ సింగ్, నాగిరెడ్డి, సురేష్, ఆటో యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటాచల దివ్య క్షేత్రాన్ని దర్శించుకున్న 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటకు అతి సమీపంలో స్వయంబువు గా వెలసిన శ్రీ వేంకటాచల దివ్య క్షేత్రంను సందర్శించి ఆలయ ప్రధాన అర్చకులు అఖిలేష్ పాండే ఆధ్వర్యంలో పులిమామిడి మమత పద్మావతిసమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అర్చకులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించారు. తదుపరి వారి అత్తగారైన క్రీ. శే. పులిమామిడి బాగమ్మ పేరు మీద శాశ్వత అన్నదాన కార్యక్రమానికి విరాళంగా 25,116 రూపాయలను ఆలయకమిటీ వారికి రాయించడం జరిగింది. ఆలయ కమిటీ వారు పులిమామిడి మమతను శ్రీ వారి శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి పండల జగదీశ్వర్ పంతులు మాతృమూర్తి క్రీ.శే.అనంతమ్మ పేరున నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి తాటికొండ నాగనాథ్, క్యాషియర్ షోలాపురం రాజు, కౌన్సిలర్ ఎర్రోళ్ల విశాలి, సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు నాగారం పెంటయ్య, చీకుర్తి అంబయ్య, మల్లిఖార్జున్ సుధాకర్, గోపాల్, శమంత, సుగుణ, అఖిల్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# జాగృతి చైర్మన్ కవితను కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

**గజ్వేల్ మేజర్ న్యూస్.**

లిక్కర్ కుంభకోణం నుండి నిర్దోషిగా బయట పడిన జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితను శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేశారు. అక్రమ కేసుతో అనగదొక్కాలని ప్రయత్నించినప్పటికీ చివరకు న్యాయమే గెలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయడంతో పాటు అహంకార ధోరణితో వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ, అక్రమంగా సిబిఐచే కేసు నమోదు చేయించిన కేంద్రంలోని బిజెపి సర్కార్ కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అంతేకాకుండా రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బలోపేతం కావాలని, బీసీలకు వివిధ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా జాగృతి శ్రేణులు కృత నిశ్చయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఆస్తుల కాపాడేందుకు కూల్చివేత వేగం

## కబ్జాదారులపై రెవిన్యూ కఠిన చర్యలు....

## తహసిల్దార్ ఆదేశాల మేరకు కూల్చివేతలు....



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట్ పరిధిలోని సర్వే నంబర్ 164, మరియు కిష్టారెడ్డిపేట విలేజ్ లోని సర్వేనెంబర్ 213 లో ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను శనివారం తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ సంగీత ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. తహసిల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను గుర్తించి



శనివారం కూల్చివేత లు చేపట్టమని తెలిపారు. ప్రభుత్వ భూములను రక్షించడం తమ ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అక్రమనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై సమాచారాన్ని తెలియజేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రజలు ప్రభుత్వ భూముల రక్షణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందితే వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహ స్థాపనకోసం ఏర్పాట్లు చేస్తున్నా దళితులపైన బనాయించిన అక్రమ కేసులను ఎత్తిచేయాలి.

## భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు చేయడం నేరమా? పర్మిషన్ పేరుతో దళితులపైన అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం.



డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం గద్దెను నిర్మిస్తున్న అంబేద్కర్ సంఘ నాయకుల పైన అక్రమ కేసులు బనయించడం దుర్మార్గమని శనివారం నాడు నాచారం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్రాంతానికి వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ నాచారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేస్తున్న గద్దెకు ఇరువైపులా దాదాపు 26 ఫీట్ల దారి ఉన్నప్పటికీ అనవసరంగా అంబేద్కర్ సంఘ నాయకులను ఇబ్బంది పెట్టాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చెందకుండా నిరాకరించడం కోసం తాత్కాలిక ఉపశమనంగా అక్రమ కేసులు బనాయించి తాత్కాలిక ఆనందం పొందడం దుర్మార్గమన్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి అంబేద్కర్ విగ్రాహ కమిటి నాయకుల పైన బనయించినటువంటి కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడం భారత రాజ్యాంగ మిదా ప్రమాణం చేసి గద్దెనెక్కి పాలక కొనసాగిస్తున్న ప్రభుత్వాలపైన ఉన్నదన్నారు. పర్మిషన్ ల పేరుతోటి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మిదా ప్రమాణం చేసి పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలు ఆయన విగ్రహాలకే రక్షణ లేకుండ అంక్షాలు పెడితే మిగితా విగ్రహాల పరిస్థితి ఎట్లుంటదని ప్రశ్నించారు. వెంటనే అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియోడల దళిత బహుజన సంఘాలు ఏకమై జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ల్యాతోల్లా వెంకటేష్ ప్రెసిడెంట్ , భక్కోల్ల కృష్ణ ప్రధాన కార్యదర్శి , కొనయ పల్లి ప్రభాకర్,మంగని నరేష్,గూడూరి రాజు, పులి నరేష్, గూడూరి బాబు, కూచారం భగత్ , గూడూరి సత్యనారాయణ, కొనా యా పల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రమదాన కార్యక్రమం....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రంలోని 11వ వార్డులో గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం ఆధ్వర్యంలో శనివారం శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం మాట్లాడుతూ గ్రామాన్ని స్వచ్ఛతలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. శనివారం గ్రామంలోని 11వ వార్డులో పోచమ్మ గుడి ఆవరణలో సమాధాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి శనివారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ఎండి షకిల్ అహ్మద్, వార్డు సభ్యులు భోయిని రాంబాబు, మహమ్మద్ ఆరిఫ్, అల్ల శ్రీకాంత్, కోడిపల్లి సురేష్, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు మధుసూదన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు గని, మాజీ ఎంపిటిసి బూరుగు నరసింహులు, కొమురెల్లి యాదగిరి, పోల్సాని రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ మున్సిపల్ లో పలు వార్డుల్లో పర్యటించిన చైర్మన్ నాగేష్ శెట్కార్

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో పలు వార్డుల్లో శనివారం మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో మున్సిపల్ ప్లానింగ్ ఆఫీసర్ 2వ వార్డ్ కౌన్సిలర్ సురేఖ, 5వ వార్డ్ కౌన్సిలర్ మహేష్, 9వ వార్డ్ కౌన్సిలర్ బాణపురం రాజు, 13వ వార్డ్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు చామకురా పాండు పాల్గొన్నారు. ప్రతి వార్డ్‌లో రోడ్ల దుస్థితి, మురికి కాలువల సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు వంటి అంశాలను పరిశీలించారు. ప్రజల నుంచి సమస్యలను స్వయంగా విని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని చైర్మన్ నాగేష్ శెట్కార్ స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం మున్సిపాలిటీ ప్రాధాన్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**-సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం**



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, విజ్ఞానం మన దైనందిన జీవితంలో ఎంతో ముఖ్యమని అర్బన్ ఎంఈవో రాజ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సిద్ధిపేటలోని సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో శాస్త్రీయ భావనతో సైన్స్ ఫేర్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సైన్స్ ఫేర్‌ను ప్రారంభించి, విద్యార్థులు ప్రదర్శించిన అన్ని ప్రాజెక్టులను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త విషయాలను తెలుసుకోవడంలో ఆసక్తి చూపాలని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి అనేది పవిత్రమైన బాధ్యత

## -ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
ఉపాధ్యాయ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా ఒక పవిత్రమైన బాధ్యత అని ప్రముఖ వ్యాపారవేత్త వంద రాజేశ్వర్ రెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందించిన ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా దేవి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా ఒక పవిత్రమైన బాధ్యత అని పేర్కొన్నారు. గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందించిన ఇందిరా దేవి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప కర్తవ్యాన్ని ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వర్తించారని కొనియాడారు. 26 సంవత్సరాల పాటు అనేకమంది విద్యార్థులకు విద్యాబోధన చేసి వారికి మంచి మార్గదర్శకత్వం చూపిన ఆమె సేవలు చిరస్మరణీయమని అలాగే పుల్లూరు ఉన్నత పాఠశాలలో 8 సంవత్సరాలుగా సేవలందించడం చాలా సంతోషమన్నారు. పాఠశాల అభివృద్ధికి విద్యా ప్రమాణాలకు పెంపుకు ఆమె చేసిన కృషి కోసం ఏమని తెలిపారు. విరమణ అనంతరం కూడా సమాజసేవలో చురుగ్గా పాల్గొని యువతకు మార్గ నిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచం లతా వెంకట్, ఉపసర్పంచ్ ఒగ్గు రాజేష్, వార్డు మెంబర్లు యోగేష్ కుమార్, మొలుగు ప్రవీణ్, వైనాస్, నాగరాజు, రాజు యాదవ్, సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయాలి.....

## హైకోర్టు న్యాయమూర్తి.....పుల్లా కార్తీక్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**
పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ సూచించారు. శనివారం జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ సిద్దిపేట జిల్లా కోర్టుకు రాగ జిల్లా జడ్జ్ సాయి రమాదేవి మరియు ఇతర న్యాయమూర్తులు స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి కోర్టు హాల్లో ఏర్పాటుచేసిన జ్యుడీషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లాలో వివిధ కేసుల డిస్పోజల్ , పెండింగ్ కేసుల పై న్యాయమూర్తులు , న్యాయ సిబ్బందిచే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ పనిచేస్తుందని జిల్లాలో వివిధ కేసులలో వచ్చే కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్ కేసులు లేకుండా ఎప్పటికప్పుడు డిస్పోజల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కే. సాయి రమాదేవి, అదనపు జిల్లా జడ్జి వై.జయప్రసాద్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్ మరియు మిగతా జిల్లా న్యాయమూర్తులు, ఏవో సుల్తాన్ ఆసిఫ్ ఇక్బాల్, వై.రవీందర్, మిగతా సిబ్బంది పోలీస్ అధికారులు మరియు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సిహెచ్ జనార్దన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ తాట కొండ రమేష్, మిగతా సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా పురం ఆంజనేయులు ఏకగ్రీవం

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్‌లో అధ్యక్షుడిగా పురం ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా విజయ్ కాంత్, కరుణాకర్ రెడ్డి, కోశాధికారి బాకీ నర్సింహులు ఎన్నికైనారు. ఈ సందర్భంగా పురం ఆంజనేయులు మాట్లాడుతూ...నన్ను యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తాను అన్నారు. ఎలాంటి అపద వచ్చినా సభ్యులను వెనితెప్పకుండా ఆదుకుంటూ ముందుంచేందుకు ప్రయత్నిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్సెట్టి నర్సింలు, కొత్త గంగాధర్ రావు, ప్రచార కార్యదర్శి డప్పు ఎల్లం, సలహాదారు నుచ్చు సాయికుమార్, సభ్యులు బిక్షపతి, కుమార్, మంద బాల్ రాజ్, ఐరేణి కుమార్ గౌడ్, పురం కుమార్ స్వామి, మణిగల కృష్ణ, చెప్యాల కుమార్ పాల్గొన్నారు.

# పౌర హక్కులకు విగాదం కలిగిస్తే చర్యలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**




భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మద్దూర్ ఎస్ఐ ఎండి ఆసిఫ్ అన్నారు. మండలంలోని దూల్మిట్ట గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆసిఫ్ మాట్లాడుతూ పౌరహక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు అంటరానితనం నిషేధించాలని కులమత బేధాలు లేకుండా చూడాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎర్రోళ్ల శ్యామ్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఆర్ ఐ, జిపిఓ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో అక్రమ గ్రావెల్ తరలింపు ముఠా అరెస్ట్

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందం, ములుగు పోలీసులు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ముఠా పై మెరుపు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా ములుగు మండలం కొక్కొండ గ్రామంలోని ప్రభుత్వ భూమి నుంచి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో మొరముతో నిండి ఉన్న ఆరు టిప్పర్ వాహనాలు, తవ్వకాలకు ఉపయోగించిన ఒక టాటా హిటాచీ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

***అరెస్ట్ అయిన నిందితులు:***
గంట ఇంద్రసేన (37), తండ్రి రాములు, మామిడ్యాల; దర్శనం కరుణాకర్ (25), తండ్రి రాజయ్య, ములుగు; రాజేందర్ పాశ్వాన్ (24), తండ్రి శ్రీపతి పాశ్వాన్, ములుగు (జార్ఖండ్ స్వస్థలం); సల్లూరి మల్లికార్జున్ (27), తండ్రి సత్తయ్య, బంగ్లావెంకటాపూర్; కుంటబోయిన వీరేశం (24), తండ్రి తిరుపతి, బంగ్లావెంకటాపూర్; కర్రె దినేష్ (25), తండ్రి రాములు, గజ్వేల్. ములుగు ఎస్ఐ రఘుపతి వెల్లడించారు, "ప్రభుత్వ భూములు, ఆస్తులను అనుమతులు లేకుండా తవ్వి తరలిస్తే కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటాము. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే, చట్టం ప్రకారం గట్టి చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

## ఎన్ఆర్ఈజిఎస్ అవకతవకలపై నిలదీత......

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**

15 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక శనివారం రోజున స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో డీఆర్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావేదికలో బీజేపీ నాయకులు సాన తిరుపతి, స్థానిక గ్రామ పంచాయతీ 8 వ వార్డు సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఎన్ఆర్ఈజిఎస్ లో జరిగిన అవకతవకలపై అధికారులను నిలదీశారు. మిరుదొడ్డి ఫారెస్ట్ లో నాటిన మొక్కలకు వాటర్ పోయకుండా వాటర్ పోసినట్లు సుమారు రెండు లక్షల రూపాయలు డ్రా చేయడం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటిన మొక్కలను సంరక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల మొక్కలు చనిపోవడం జరిగిందని మండి పడ్డారు. ఎన్ఆర్ఈజిఎస్ వర్క్ లకు నేమ్ ప్లేట్స్ పెట్టకుండానే అక్రమంగా అమౌంట్ డ్రా చేయడం జరిగిందంటూ డిఆర్డిఓ ను కోరగా అక్రమాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.

# పశువులకు నాణ్యమైన వైద్యం అందించాలి




**జిల్లా కలెక్టర్…… హైమావతి**
**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్…..**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు, పలు అంశాల పై పశువుల డాక్టర్ల తో జిల్లా కలెక్టర్ హైమావతి శనివారం రోజున జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మాంసం ఉత్పత్తి పెంచడమే కాకుండా తద్వారా ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఆదాయం పెంపొందించేందుకు రైతులకు గుర్తించాలని తెలిపారు. జిల్లాలో పశు సంపద ను ప్రతి రైతును కలిసి పశువులకు ఎన్డిఎల్ఎం యాప్ లో ఆధార్ సీడింగ్ ప్రక్రియ రోజు వారిగా ఒక పూర్తి చెయ్యాలని తెలిపారు. 8వ విడత ఎఫ్ఎండి వాక్సినేషన్ మార్చి-2026 లో పూర్తి చెయ్యాలని తెలిపారు. పశు ఔషద విక్రయ కేంద్రాల ఏర్పాటు, పిఎఫ్ఎంఎస్ - ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ రెమ్యూనరేషన్ పబ్లిసిటీ ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్, ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వేస్ స్కీం, నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్ సేమినేషన్ ప్రోగ్రాం మరియు సెక్స్ స్టోరేజ్ సిమెంట్ ప్రోగ్రామ్స్ లను సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. పశు వైద్యశాలలో డాక్టర్లు రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని పశువులకు మంచి వైద్యం, వ్యాక్సిన్లు వెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోషకాహారంతోనే చిన్నారుల భవిష్యత్తుకు భరోసా.

## అంగన్వాడీ కేంద్రం వద్ద పండ్ల మొక్కలను నాటిన కౌన్సిలర్ సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక మేజర్ న్యూస్...**

పోషణ వాటికల నిర్వహణ ద్వారా గర్భిణులు బాలింతలకు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కౌన్సిలర్ మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చెర్వాపూర్ అంగన్వాడీ కేంద్రం పోషణ వాటికగా ఎంపికైన సందర్భంగా శనివారం అంగన్వాడీ కేంద్రం ఆవరణలో పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు పోషకాహారం అందించి ఆటపాటలు నేర్పి పాఠశాలలకు వెళ్లేలా సంసిద్ధం చేయడంతో పాటు గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం అందించినప్పుడే రక్తహీనత నివారించవచ్చునని గర్భిణులు ఆరోగ్యంగా ఉండేలా కృషి చేసేందుకు అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులు బాలింతలు గర్భిణుల్లో పోషకాహార లోపం నివారణకు తమ వార్డు అంగన్వాడీ కేంద్రం ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. వార్డులోని విద్య వైద్యం విషయంలో ఎదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు కౌన్సిలర్ ను అంగన్వాడీ టిచర్ ఏఎన్ఎం అశ కార్యకర్త సన్మానించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మద్దుల సత్యలక్ష్మి, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి బీఆర్ఎస్ నాయకులు పుర్మ గోవర్ధన్ రెడ్డి తదితరులున్నారు.

# పరీక్షల నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్....

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**



మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను శనివారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటర్మీడియట్ -2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలన్నారు. విజిటర్ రిజిస్టర్ సంతకం చేసి మిగతా పరీక్షలు సైతం సజావుగా జరపాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి పోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## రోడ్లు & భవనాల శాఖ అధికారిని కలిసిన సర్పంచ్.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ శనివారం జనగామ జిల్లా రోడ్లు& భవనాల శాఖ అధికారిని కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సలకాపూర్ గ్రామం నుండి మర్మాముల గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో లో లెవెల్ కాజ్వే ఉండడం వలన వాహనదారులు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆర్ అండ్ బి జిల్లా అధికారి ఈ,ఈ స్వరూప రాణి కి వివరించినట్లు తెలిపారు. ఈ సమస్యపై అధికారిని స్వరూపారాణి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెట్టే ఐలయ్య, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన....
# జిల్లా కలెక్టర్..... హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**



జిల్లా కేంద్రంలోని హరిత మినర్వా హోటల్ లో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి , సిద్దిపేట జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జెడ్జి పుల్ల కార్తీక్ శనివారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అల్పాహారం తో పాటు కాసేపు విశ్రాంతి కొరకు హోటల్ కి విచ్చేశారు. అనంతరం జిల్లా కోర్టు లో న్యాయశాఖ అధికారులు మరియు సిబ్బందితో న్యాయ విషయాల సంబంధించి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలం ఎల్లాయిగూడ గ్రామ శివార్లు, ఎన్ఆర్ఈజీఎస్ నుండి 30 లక్షల రూ నిధులు మంజూరు అయినందున శనివారం కల్వర్డ్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచ్ సున్నం సుదర్శన్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే గ్రామ ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం,ఈ కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్ కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు పాల్గొన్నారు.


## డిపిఓ ను కలిసిన సర్పంచ్ సత్యనారాయణ......

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండలంలో ని నర్సాయపల్లి గ్రామ సర్పంచ్ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు శనిగారం సత్యనారాయణ జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి డిపిఓ ఏ రవీందర్ ను శనివారం జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలతో పాటు పలు అభివృద్ధి పనులపై డిపిఓ కి వివరించినట్లు తెలిపారు. గ్రామ సమస్యలపై అభివృద్ధి పనులపై డిపిఓ రవీందర్ సానుకూలంగా స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాగుల బాల్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి.

**చేర్యాల మేజర్ న్యూస్ .....**




విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, నిత్యజీవితంలో దాని ఉపయోగాన్ని గుర్తించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కడవేర్గు ప్రధానోపాధ్యాయురాలు రాజమణి అన్నారు. పాఠశాలలో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన,ఉపన్యాస పోటీలతో బాటు సైన్స్ చిత్రాలను చిత్రించే పోటీ నిర్వహిం చారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు రాజమణి గారు విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రమేశ్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ రావు,రామకృష్ణ, లింగయ్య, కాంతికృష్ణ,మమత,సజిదా,ప్రీతి పాల్గొన్నారు.

# లింగారెడ్డిపేట్ గ్రామంలో చిరుత సంచారం

**తూప్రాన్ మేజర్ న్యూస్**



ఉమ్మడి మండలంలో లింగారెడ్డిపేట్ గ్రామ శివారులో చిరుత సంచారం కలకలం రేపింది. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ శివగోని పెంట గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామ పరిసర ప్రాంతాల్లో గత రాత్రి చిరుత సంచారం చేసి రైతుల పశువులపై దాడి చేసింది. ఈ ఘటనలో రైతులు ఆకుల సుధాకర్, బామని ఐలయ్యలకు చెందిన రెండు దూడలు మృతి చెందినట్లు సమాచారం. ఉదయం పశువుల మృతదేహాలను గమనించిన రైతులు వెంటనే గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ అటవీశాఖ కు సమాచారం అందించగా, మనోహరాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్, సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. దాడి ఆనవాళ్లను పరిశీలించి, అది చిరుత దాడి అయ్యే అవకాశ ముందని ప్రాథమికంగా అంచనా వేశారు.గ్రామస్థులు భయాందోళనకు గురవుతుండగా, అటవీశాఖ అధికారులు రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పశువులను బయటకు వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిరుత కదలికలపై నిఘా ఏర్పాటు చేసి, అవసరమైతే బోనులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# బస్సు ఏర్పాటుకు చర్యలు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



పరీక్షా సమయానికి విద్యార్థులు వచ్చేలా బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తాసిల్దార్ ప్రభుదాస్ అన్నారు పెద్దశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను పరిశీలించి ప్రిన్సిపల్ శోభ పోవడం వల్ల ఆటోలను ఆశ్రయిస్తూ 20 మంది విద్యార్థులు పరీక్షలకు ఆలస్యమవుతున్నారని తెలుపగా వెంట బస్ డిపో మేనేజర్కి ఫోన్ చేసి సమస్యను తెలియజేయగా పరీక్ష సమయానికి చేరుకునేలా బస్సుని వేస్తామని తహసీల్దార్ ప్రభుదాస్ తెలిపారు. శనివారం ఆయన శోభారాణితో మాట్లాడారు. సమయానికి బస్సు సౌకర్యం లేక మెదక్ ఆర్డీఓతో ఫోన్లో మాట్లాడారు. ఆర్డీఓ మెదక్ బస్ డిపో మేనేజర్ కి ఫోన్ చేసి సమస్యను తెలియజేయగా పరీక్ష సమయానికి చేరుకునేలా బస్సును వేస్తామని తెలిపినట్లు తెలిపినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మంజీరా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న రోజు సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మండల విద్యాదికారి శ్రీనివాస్ గారు మండల రెవెన్యూ తాసిల్దార్ ఆఫీసర్ రజిని కుమారి గారు , డాక్టర్ తిరుపతి గారు సైన్స్ ఎగ్జిబిషన్ నీ ప్రారంభించారు.వచ్చిన అతిథులు మాట్లాడుతూ నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని ఇప్పుడు ప్రతిదీ ఇది ఎలా వచ్చింది? ఏ విధంగా పనిచేస్తుంది అనేటువంటి ఆలోచనలతో ఉన్న వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అని తరగతి గది పుస్తకాలలో చదువుకున్నటువంటి విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో నేర్చుకుంటారు.అలానే సైంటిఫిక్ థింకింగ్ ఎలా చేయాలో ఉదాహరణ ల తో వివరించారు. విద్యార్థిని విద్యార్థులు 300కు పైగా సైన్స్ ఎగ్జిబిట్లను లను ప్రదర్శించారు. ఇందులో భాగంగా ‰× డాక్టర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది అంటే చెట్టుకి వచ్చే రోగాలది ముందుగానే గుర్తించడం చెట్టుకి ఎంత నీరు కావాలి? ఎలాంటి మందులు వేయాలి ఆ చెట్టు ఏ చెట్టు అనేది సైంటిఫిక్ నేమ్స్ దాని కాలం ఎంత అనే విషయాలన్నింటినీ వివరిస్తుంది. రోబో , చంద్రయాన్ 3 , చంద్రమండలం, ఎర్త్ క్వేక్ అలారం ఫైర్ ఇంజన్,హైడ్రాలిక్ కార్ ,చేనేత పనివారు కుమ్మరి, కమ్మరి ,బీడీ కార్మికులు దారమును చేతితో చుట్టడానికి బదులుగా హైడ్రాలిక్ మిషన్ ద్వారా చుట్టడం చూపరులను ఆకట్టుకుంది . టాకింగ్ రోబో ,దయాలసిస్ సిస్టం, డిఎన్ఏ పరీక్ష మైక్రోస్కోప్ పరీక్ష హ్యాండ్ వాష్, , రాకెట్ లాంచర్, దయాలసిస్ చేసే విధానం , కత్తిరించే మిషన్లు ,రైలు ప్రమాదాల నివారణ , ట్రాఫిక్ సిగ్నల్స్, ,పర్యావరణ కాలుష్యం ని నియంత్రించే ప్రదర్శనలు తక్కువ ఖర్చు తో చేసిన వాషింగ్ మెషిన్ నీ విద్యార్థులు ప్రదర్శించారు.రజిని కుమారి మేడం గారు మాట్లాడుతూ పిల్లలు చాలా చక్కటి నమూనాలు చేశారని ఆదిమానవులు నివశించే గుహ, వ్యవసాయము ప్లాస్టిక్ నివారణ ఏఐ డాక్టర్ ,గేమింగ్ విధానంలో మంచి ఆహారాన్ని తీసుకుంటే నిచ్చెన ఎక్కి పైకి వెళ్తారని ఆరోగ్యం ఆయుష్షు పెరుగుతుందని చెడు అలవాట్లు జంక్ ఫుడ్ శీతల పానీయాలు లాంటివి తాగితే మ్యాగీ పాస్తా ఇలాంటి ఆహారాన్ని తింటే కైలాసం లో పాము మింగినట్టుగా కిందికి వెళ్తారని చక్కగా వివరించడం జరిగింది ఇది చాలా బాగా ఉందని పిల్లలని మెచ్చుకున్నారు.పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సైన్స్ గురించి వివరించారు ఎప్పుడు ,ఎక్కడ ,ఎలా అనే ప్రశ్నలతో అనేక విషయాలు తెలుసుకోవచ్చని గాలి నీరు, నిప్పు ఇవి లేనిదే మానవ మనుగడ లేదని కాలుష్యం లేకుండా చూసుకోవాలని ప్లాస్టిక్ నివారించాలని చెప్పడం జరిగింది .కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మాట్లాడుతూ మంజీర పాఠశాలలో ప్రతి సంవత్సరము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది విద్యార్థుల యొక్క ఆలోచనలు రేకెత్తించడం కోసం వారిలో ఎంతోమంది బాల శాస్త్రవేత్తలు ఉన్నారని వారే రేపటి తరాలలో ఎన్నో ఆవిష్కరణలు చేసి గొప్పగా అవుతారని ఆశిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ప్రిన్సిపల్ సురేష్ కుమార్ , మౌనిక మీనా, సౌమ్య,సుధాకర్, , శ్రీశైలం,సాగరిక రమ్య , శ్రీనీత అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ రద్దుకై కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి.....

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి.....**



**మద్దూర్/మేజర్ న్యూస్.....**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల, వంగపల్లి గ్రామాలలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీలు వేసి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేందుకు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎండి షఫీ, నాయకులు నారదాసు కనకయ్య, వేల్పుల విజయ్ కుమార్, బాగిర్తి వేణు, చింతల సుమన్, గాలమ్మ, రజిత, నీరజ, సువర్ణ, శిరీష, అంజయ్య, చక్రపాణి, మల్లేశం, నారాయణ, ప్రవీణ్, కనకయ్య, మల్లయ్య, గుడ్ల రమేష్, కింగర్ల సత్తయ్య, రాజయ్య, లింగని బాలయ్య, నరసయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఘనాపూర్ గ్రామంలో దోమల నివారణకు స్ప్రే పంపు ప్రారంభం :

**- గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి , ఉప సర్పంచ్ అంకంపల్లి నర్సింలు**

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**



కొల్చారం మండలంలోని చిన్న గానాపూర్ గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఉప సర్పంచ్ అంకమ్మ నర్సింలు వార్డు సభ్యులు నూతన స్ప్రే పంపును ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ్యని మెరుగుపరిచి దోమల బెడద లేకుండా అన్ని వార్డుల్లో మందు పిచికారి చేయిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పిటిసి జన్మదిన వేడుకలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ ఆవరణలో శనివారం తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్,ఉప సర్పంచ్ గేరిగంటి బాబు,ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రశాంత్, గ్రామస్తులు చల్మేటి శివప్రసాద్, కిషోర్ గౌడ్, మల్లేశం, గరుగుల సుధాకర్, తిరుపతి, నవీన్,మహేష్,ప్రశాంత్, స్వామి, అరవింద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల సాగు పైన అవగాహన



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండలం పరది లోని కోనపూర్ గ్రామంలో శనివారం నాడు వ్యవసాయ శాఖ మరియు ఆత్మ సంస్థ వారి ఆధ్వర్యంలో నూనె గింజల సాగు పైన అవగాహన కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ మాట్లాడుతూ నూనె గింజల పంటలు అయిన ఆయిల్ పామ్, సన్ ఫ్లవర్, వేరు శనగ, నువ్వులు సాగు చేయాలని రైతులకు సూచించారు. వీటిలో ప్రాముఖ్యమైన పంట అయినటువంటి ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని, ఇందుకుగాను ప్రభుత్వం మొక్కలకు మరియు డ్రిప్పుకు రాయితీలు ఇస్తుందని వరి కంటే ఆయిల్ పామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లివ్ పామ్ డిప్యూటీ మేనేజర్ అశోక్ గారు ఆయిల్ పామ్ యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింగి మరియు ఆసక్తి గల రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు. 9×9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్ధతి లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వచ్చును. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై 11,001/- రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ. 4,200/- చొప్పున మొత్తంగా రూ. 16,800/- సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును. ఒక రైతుకు గరిష్టంగా 12.20 ఎకరాల వరకు డ్రిప్ పరికరాల పై రాయితీ సదుపాయం కల్పించబడును .

ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 3- 5టన్నుల దిగుబడి వచ్చును మరియు 7 సం సంవత్సరముల తరువాత 10-12 టన్నుల దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో లీవ్ పామ్ డిప్యూటీ మేనేజర్ అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్,ఏచ్ఈఓ కీర్తన, గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మాలోత్ బన్సీ, యఫ్ పి ఓచెర్మెన్ కే. మీనా-అశోక్ రెడ్డి, యఫ్ పి ఓవైస్ చైర్మన్ వెంకట్ రాజి రెడ్డి, డైరెక్టర్ లు మరియు రైతులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాడల్ ఐక్యరాజ్యసమితి





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరమ్ సహకారంతో మాడల్ ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ జిల్లా విద్యాధికారి విజయ, జెడ్పి సీఈవో ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, హవెలి ఘనపూర్ ఎంఈఓ మధుమోహన్, సీఎమ్ఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్ హాజరయ్యారు. న్యాయ నిర్ణయతలుగా మెదక్ ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు, చైర్మన్ రవిబాబు, వైస్ చైర్మన్ నర్సింలు, అనుసంధాన కర్తగా ప్రభాకర్, సూపర్వైజర్లు గా దేవి సింగ్,సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, ప్రశాంత,భూలి బాయి,సంగీత, సుజాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాల నుండి ఇద్దరు ఇద్దరు విద్యార్థుల చొప్పున 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొని, ఆ దేశాల తరఫున చర్చలో పాల్గొనడం జరిగింది. 10 పాఠశాలల నుండి జర్నలిస్టుగా పదిమంది విద్యార్థులు వ్యవహరించారు. సమావేశంలో పాల్గొని ప్రసంగించినటువంటి విద్యార్థులను 11 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగింది ఏ ఎం ఓ సుదర్శనమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, స్వరూప రాణి,కిషన్ ప్రసాద్, లింగం తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ ఆర్డీవో రమాదేవి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెదక్ లో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆర్ డి ఓ స్పష్టం చేశారు

# చల్మెడ ప్రాథమికపాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోగల చల్మెడ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు స్వయంపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠశాల విధులను నిర్వహించారు. వీరిలో డీఈవోగా దీక్షిత్, ఎంఈఓ గా ప్రణవి, ప్రధానోపాధ్యాయులుగా వర్షిత్, పి ఈ టి గా వికాస్ మహిళా ఉపాధ్యాయులుగా చైత్ర, ప్రత్యూష ,ప్రణవి, శ్రీ వర్షిని, ఇందు, కీర్తన, అవంతిక ఉపాధ్యాయులుగా రేవంత్, ప్రణీత్, జతిన్, అయాన్ అటెండర్ గా ప్రణయ్ తమ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందంలో మోహన్, మమత, నవీన్ రత్నాకర్, జ్యోతిలక్ష్మి, శ్రీలత, మమత తదితరులు పాల్గొని ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నాగభూషణం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



బుజ్రాన్పల్లి ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాంద్రు నాగభూషణం, ఉపాధ్యక్షులుగా నీరుడి విఠల్, కార్యదర్శిగా ర్యాకంచర్ల మల్లేశం, సభ్యులుగా లక్ష్మణ్, భూపాల్, అంజయ్య, విఠల్, గణేష్, చంద్ర మోహన్, సాయిలు, రమేష్, శంకరయ్య, తుకారాంలను ఎంపిక చేశారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పెద్ద శంకరంపేట తాసిల్దార్ ప్రభుదాస్ ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని ఆరేపల్లి లో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు... గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్రావు.. ఆర్ ఐ రమేష్ పోలీసు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# నీటిలో శివమై తేలిన నాలుగు సంవత్సరాల బాలుడు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్..**



మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందినసారమల్లేశంవయస్సు 29 సంవత్సరాలుకులంముదిరాజ్ . వ్యవసాయముఇద్దరు కుమారులు చిన్న కొడుకు అగు సారా తనీష్ వయసు నాలుగు సంవత్సరాలు శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో నుండి ఆటలు ఆడుకోవడానికి అని బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు తనీష్ గురించి ఫిర్యాదు మరియు తన కుటుంబ సభ్యులు గ్రామంలో అంతట వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియలేదు శనివారం నాడు ఉదయం 6:30 గంటల సమయంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూదేకుల యాదుల్ ఫిర్యాదుదారుడు అగు సారా వెంకటేశం వద్దకు వచ్చి నీ చిన్న కొడుకు అగు తనీష్ మన గ్రామ సంద్రుకుంట చెరువు నందు చనిపోయి నీటిపై తేలియున్నాడని తెలుపగా వెంటనే సంద్రుకుంట చెరువు వద్దకు వెళ్లి చూడగా ఫిర్యాదు కొడుకు అగు సారా తనీష్ నీటిలో పడి చనిపోయి పైకి తేలి ఉన్నాడు మృతుడవు తనీష్ చెరువు నందు ఆటలాడుకుంటూ ప్రమాదవశత్తుగా చెరువులో పడినందువలనే మరణించినాడు అని వెంటనే కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా రోడ్ భద్రత వారోత్సవాలు

**తూప్రాన్, మేజర్ న్యూస్:**



రోడ్డు భద్రతా వారోత్సవాలు లలో భాగంగా ప్రమాదాల నివారణే ధ్యేయంగా మెదక్ జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన అలైవ్ అరైవ్ 2వ దశ కార్యక్రమం శనివారం తూప్రాన్ టోల్ గేట్ సమీపంలోని జీఎంఆర్ ఫౌండేషన్ వద్ద విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డి.వి. శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో జరిగింది. ఈ అవగాహన సదస్సులో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగ కృష్ణ, నర్సాపూర్ సీఐ, తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ శాఖతో పాటు సిఎంఆర్ మరియు పుష్పగిరి ఆసుపత్రుల వైద్య సిబ్బంది సహకారంతో ఉచిత వైద్య శిబిరం మరియు కంటి పరీక్షా శిబిరం నిర్వహించారం. ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా భారీ వాహన డ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు మరియు విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, వేగ పరిమితులను కచ్చితంగా పాటించడం, ట్రాఫిక్ నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, మనోహరాబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్, జిఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ నిర్వాహకులు చరణ్, ఉపేందర్, కుడిపూడి శ్రీనివాస్, ఎన్. హెచ్.ఎ.ఐ మేనేజర్ రంగరాజు, సి.ఎం.ఆర్ హాస్పిటల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ రెడ్డి, ఎన్.ఐ.సి శాఖ అధికారి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం నాడు స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో డిఇఓగ రాజు ఎంఈఓ గా చిరంజీవి ప్రధానోపాధ్యాయులుగా లోకేష్, ఉపాధ్యాయులుగా శివలీల, ఫాతిమా, శైలజ, రిత్విక, వైష్ణవి, శివలక్ష్మి, శివ సాయి, విజయ్ కుమార్, హనుమంతు, మధు కిరణ్, పిఈటి గా నందు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుష్మ, ఉపాధ్యాయులు ఆనంద్, కాన్సీరామ్, సచిన్ కుమార్, స్రవంతిలు పర్యవేక్షించారు.



# గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత..

## -సర్పంచ్ బైర మానస

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ బైర మానస పిలుపునిచ్చారు. మండలంలోని దాచారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బైర మానస ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బైర మానస మాట్లాడుతూ.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు.చెత్త సేకరిస్తున్న పారిశుధ్య సిబ్బందికి తడి,పొడి చెత్తను వేరు చేసి అందించాలన్నారు.తాగునీరు,విద్యుత్ దీపాలు,గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై చర్చించినట్లు సర్పంచ్ మానస తెలిపారు.ఈ గ్రామసభ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సురేష్,ఉప సర్పంచ్ దీటి బాలనర్సు,వార్డు సభ్యులు,ఆయా శాఖల సిబ్బంది,నాయకులు బైర సంతోష్,అంగన్వాడిసిబ్బంది,ఆశాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# నాల్గవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పరీక్షలు

## ఇంటర్మీడియట్ విద్యాధికారి- మాధవి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

శనివారం నాడు జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఇంగ్లీష్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి.రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 4869 గాను 4799 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 540 గాను 525 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో నాలుగవ రోజు హాజరు శాతం 98.42 % గా నమోదైంది.ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ ఒక ప్రకటనలో తెలిపారు.



# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లాకొల్చరంమండలం వరిగుంతంగ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామ ఉప సర్పంచ్ బాంచ వీరేశం సర్పంచ్ యోహన్ తెలిపారు. వరిగుంతం గ్రామంలో నీటి సమస్య గురించి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని ప్రతి నీటి కనెక్షన్ కు చెర్రాలు బిగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు గ్రామ అభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు అలాగే దోమల నివారణ కోసం నూతనంగా స్ప్రే పంపు ఏర్పాట్లు చేస్తామని అన్నారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బాంచ వీరేశం మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం దోమల బెడద లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు అన్ని వార్డులో దోమలు రాకుండా స్ప్రే చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే తాగునీరు పారిశుద్ధ్యం తో పాటు వీధి దీపాలు గ్రామంలో సమస్య లేకుండా చేశానని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ప్రత్యేకజెయం :

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో రెండవ గ్రామసభ గ్రామ సర్పంచ్ లంబాడి దేవ్ సింగ్ ఉపసర్పంచ్ వెంకట నరసింహులు పంచాయతీ కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో కొనసాగడం జరిగింది గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య పనులు విద్యుత్ సమస్యలు త్రాగునీటి సమస్యలు గురించి మరియు మహిళా సమైక్య భవనం గ్రామానికి మంజూరు కావడంతో స్థలాన్ని గ్రామ ప్రజల మధ్య ఏకీభవించడం జరిగింది ఉప సర్పంచ్ వెంకట నరసింహులు మాట్లాడుతూ గ్రామ సమస్యలు పరిష్కరించడానికి మా పాలకవర్గం అన్ని విధాలుగా ప్రజల మధ్యలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల దృష్టికి తీసుకెళ్తామని పాలకవర్గం ముందర మరియు గ్రామ సభ ప్రజల ముందు చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిపిఓ పద్మ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ అంగన్వాడి టీచర్లు రమాదేవి ధనమ్మ ఆశ వర్కర్ నవనీత సి ఎ సమంత మాజీ ఉపసర్పంచ్ పండరి మండల నాయకులు చిన్న రాయన్న లక్ష్మయ్య దగ్గు మల్లేశం పెద్ద సంజీవులు నాయిని శేషగిరి ఎస్ రాజు కిష్టయ్య మరియు వార్డ్ మెంబర్లు గంగ స్వామి దగ్గు దుర్గయ్య ప్రసాద్ మధులత సంతోష అనసూయ రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

